చిల్పూరు గుట్టపై గండదీపం వెలిగిస్తున్న ఆలయ చైర్మన్ శ్రీధర్‌రావు

బీఆర్ఎస్ విజయం కోసం చిల్పూరు గుట్టపై అఖండ జ్యోతి

ఆలయ చైర్మన్ శ్రీధర్‌రావు

చిల్పూరు, అక్టోబర్ 12 : ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం కోసం చిల్పూరు గుట్టపై గండదీపం (అఖండ జ్యోతి)ని ఆలయ చైర్మన్ పోట్లపల్లి శ్రీధర్‌రావు గురువారం వెలిగించారు. స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి విజయం సాధించాలని, సీఎం కేసీఆర్ మూడోసారి హ్యాట్రిక్ సీఎంగా, ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయ గుట్టపై ఈ నెల 9 నుంచి 50 రోజుల పాటు ప్రతిరోజూ అఖండ జ్యోతిని వెలిగించనున్నట్లు ఆలయ చైర్మన్ శ్రీధర్‌రావు తెలిపారు. కార్యక్రమంలో పూజారి కృష్ణమాచార్యులు, ఎడవెల్లి దయాకర్, శేఖర్, మహేశ్ పాల్గొన్నారు.

కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మండల ప్రజాప్రతినిధులు

పార్టీ కార్యాలయం ప్రారంభం

హాజరైన బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి

తరిగొప్పుల, అక్టోబర్12: మండల కేంద్రంలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని పార్టీ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్ రెడ్డి, ప్రజాప్రతినిధులతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేడు జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి మండల కేంద్రానికి వస్తున్న సందర్భంగా ఘనంగా స్వాగతం పలకాలని నాయకులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ జొన్నగోని సుదర్శన్ గౌడ్, జడ్పీటీసీ ముద్దసాని పద్మజా వెంకట్‌రెడ్డి, అధికార ప్రతినిధి చిలివేరు లింగం, సర్పంచులు దామెర ప్రభుదాస్, బెల్లం రాజు, అర్జున రమ, ముక్కెర బుచ్చిరాజ్ యాదవ్, ఎంపీటీసీలు అర్జున మధుసూదన్‌రెడ్డి, భూక్యా జూంలాల్ నాయక్, తూపాకుల మంగ, బీఆర్ఎస్ మండల కోఆర్డినేటర జొన్నగోని కిష్టయ్యగౌడ్, మండల నాయకులు తాళ్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, వంగ బీమయ్య, అంకం రాజారాం, భూస యాదయ్య, యూత్ అధ్యక్షుడు మాల్యాల సుధీర్ పాల్గొన్నారు.

సెలవులకు ఇంటిముఖం పట్టిన విద్యార్థులు

జనగామ చౌరస్తా, అక్టోబర్ 12 : బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలకు శుక్రవారం నుంచి ఈనెల 25 వరకు సెలవులు ప్రకటించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కే రాము గురువారం తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాలల యాజమాన్యాలు ఈ ఉత్తర్వులను అమలు చేయాలని డీఈవో ఆదేశించారు.

విద్యార్థులు సమయాన్ని వృథా చేయొద్దు

కురవి, అక్టోబర్ 12: పదో తరగతి విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా...ప్రణాళికతో పరీక్షలు రాస్తే 10/10 జీపీఏ సాధించవచ్చని కురవి ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల హెచ్ఎం డీసీఎస్ శర్మ అన్నారు. మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో గురువారం పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ...తల్లిదండ్రులు తమ పిల్లల చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉంటేనే విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరుస్తారన్నారు. ముఖ్యంగా టెన్త్ విద్యార్థులు పండుగలంటూ సమయాన్ని వృథా చేసుకోవద్దన్నారు. ఉన్నత విద్యకు పదో తరగతి తొలిమెట్టన్నారు. అనంతరం పాఠశాలలో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు.

పాఠశాలల్లో బతుకమ్మ సంబురాలు

- తీరొక్క పూలను తెచ్చి అందంగా అలంకరించి..
- ఆడి పాడి, సందడి చేసిన విద్యార్థినులు, ఉపాధ్యాయులు
- పండుగ విశిష్టతను వివరించిన ప్రధానోపాధ్యాయులు

జనగామ చౌరస్తా: గణేశ్‌వాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు, ఉపాధ్యాయులు

జనగామ చౌరస్తా, అక్టోబర్ 12 : జనగామ పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో గురువారం ముందస్తు బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక గణేశ్‌వాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు బాలాజీనగర్ ఎస్పీఆర్ కిడ్స్ స్కూల్, నెహ్రూ పార్కు సెయింట్ పాల్స్, సెయింట్ మేరీస్, బస్టాండ్ ఏరియా ఆర్యభట్ట హైస్కూల్, గ్రేయిన్ మార్కెట్ శ్రీఅరబిందో హైస్కూల్, హైదరాబాద్ రోడ్డులోని సెయింట్ మేరీస్ హైస్కూల్, జనగామ పబ్లిక్ స్కూల్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీరొక్క పూలతో అందమైన బతుకమ్మలను పేర్చారు. చిన్నారులు, మహిళా ఉపాధ్యాయులు బతుకమ్మ.. బతుకమ్మ.. ఉయ్యాలో, బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ ఆడి పాడారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ప్రకృతిలో విరబూసిన పూలతో ఊరు-వాడంతా కలిసి పండుగ జరుపుకొనే ఆనవాయితీ కేవలం తెలంగాణకు మాత్రమే సొంతమని కొనియాడారు. పాఠశాలల్లో ఈ పండుగ నిర్వహించడం వల్ల చిన్నారుల్లో సమైఖ్యత భావం ఏర్పడుతుందని తెలిపారు. అనంతరం రావణాసురుడి దిష్టి బొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ఎస్పీఆర్ కిడ్స్ స్కూల్ కరస్పాండెంట్ కీర్తి వీరేందర్, ప్రిన్సిపాల్ శోభారాణి, సెయింట్ పాల్స్ హైస్కూల్ ప్రిన్సిపాల్, జోసెఫ్, ఎస్పీఆర్ స్కూల్ ప్రిన్సిపాల్ రావుల ఉపేందర్ బాబు, శ్రీ అరబిందో హైస్కూల్ ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి, ఆర్యభట్ట పాఠశాల కరస్పాండెంట్ సురేశ్ చంద్ర, ప్రిన్సిపాల్ సృజన, సెయింట్ మేరీస్ హైస్కూల్ ప్రిన్సిపాల్ జైమన్ థామస్, జనగామ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ రాంరెడ్డి, ఇన్‌చార్జి సుష్మ, ఉపాధ్యాయులు నవ్య, సంధ్య, స్వర్ణలత, హర్షిత, సాహితి, ప్రియాంక, రంగరాజు ప్రసాద్, శైలజ, జయపాల్‌రెడ్డి, రమణారెడ్డి, ప్రమీల, నర్మద, ప్రవీణ, రాజిరెడ్డి, శ్రీధర్, వీరా, లలిత, గుణవర్ధన్, రాజు, నర్సింహ, హేమలత, సరిత, వాణి, శ్రీవాణి, నరేశ్, హరిత, కే జ్యోతి, వాసుదేవరెడ్డి, రాజిరెడ్డి, సరిత, పద్మావతి, కిరణ్మయి, భరత్‌కుమార్, హరికుమార్, సంతోష్, మాధవరావు, మనోజ్‌రెడ్డి, వెంకన్న, నవీన్, రాధిక, విజయ, పద్మ, రేఖ, హెలెన్, నిర్మల, పకియం, రూప, రాజశేఖర్, విజయ్, రాంబాబు, గణేశ్, కిరణ్, నితిన్, సీహెచ్ ప్రభాకర్, ఎన్ తిరుపతిరెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జనగామచౌరస్తా: ఎస్పీఆర్ కిడ్స్ పాఠశాలలో బతుకమ్మలతో చిన్నారులు, ఉపాధ్యాయులు

రామచంద్రాపూర్ పాఠశాలలో..

బచ్చన్నపేట: మండలంలోని రామచంద్రాపూర్ ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. హెచ్ఎం శ్యాంమోహన్‌రాజు ఆధ్వర్యంలో పెద్ద బెలూన్ బతుకమ్మను కోటగిరి ఉపేందర్ కొనుగోలు చేయగా, విద్యార్థులు బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఐలయ్య, ఉషారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

ధర్మాపురం పాఠశాలలో..

దేవరుప్పుల: ధర్మాపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. తంగేడు, వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి అలంకరించారు. ఉపాధ్యాయులు సరిత నేతృత్వంలో ఆడిపాడారు. తెలంగాణలో బతుకమ్మ ప్రాముఖ్యతను ప్రధానోపాధ్యాయుడు ముడిదె రాము విద్యార్థులకు వివరించారు. సెలవుల్లో బతుకమ్మ పండుగను సంబురంగా జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు విజయపాల్ పాల్గొన్నారు.

బచ్చన్నపేట: బతుకమ్మలతో ఉపాధ్యాయులు, విద్యార్థులు

దేవరుప్పుల: బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

మోడల్ పాఠశాలలో పూల పండుగ

జఫర్‌గఢ్, అక్టోబర్ 12 : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ వేడుకలను మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. మోడల్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో కళాశాల/పాఠశాల ఉపాధ్యాయులు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, విద్యార్థినులు పాల్గొన్నారు. 'మనబడి బతుకమ్మ' సంబరాల్లో భాగంగా విద్యార్థులు బతుకమ్మలను పేర్చి, పాటలు పాడుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దేవులపల్లి శ్రీకాంత్, ఎస్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి-1 జానీనాయక్, ప్రోగ్రాం అధికారి-2 మహేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో బతుకమ్మలతో విద్యార్థినులు, ఉపాధ్యాయులు

నేడు బీఆర్ఎస్ ఆత్మీయ సమావేశాలు

హాజరుకానున్న పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

జఫర్‌గఢ్, అక్టోబర్ 12: మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం నిర్వహించనున్న బీఆర్ఎస్ ఆత్మీయ సమావేశాలకు పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడి యం శ్రీహరి హాజరు కానున్నట్లు ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల వెంకటస్వామి, మాజీ ఎంపీపీ గాదెపాక అయోద్య, జిల్లా నాయకులు పెద్దిరెడ్డి, గాదెపాక సుధాకర్‌బాబు, సర్పంచ్ మంద మల్లేశం గురువా రం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీ గ్రామ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాలకు కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొంటారని, మండలంలోని కూనూరు, రఘునాథపల్లి, ఉప్పుగల్లు, తమ్మడపల్లి(ఐ), తిమ్మంపేట గ్రామాల్లో నిర్వహించనున్న సమావేశాలకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. నాయకులు కుమార్, రాజు, చిరంజీవి ఉన్నారు.